## రేబిస్ సోకకుండా కుక్కలకు టీకాలు వేయించాలి

- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్‌రావు

నేరేడుచర్లలో రేబిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్‌రావు

నేరేడుచర్ల, జనవరి 17 : పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి సోకకుండా తప్పనిసరిగా రేబిస్ నివారణ టీకా వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. పశు సంరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక పశు వైద్యశాలలో బుధవారం పెంపుడు కుక్కులకు రేబిస్ టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రేబిస్ సోకిన కుక్క, ఇతర జంతువులు నాలుక బయటకు చాచి చొంగ కారుస్తూ తిరుగుతూ కనిపిస్తాయన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి శంకర్‌రావు, వెటర్నరీ అసిస్టెంట్ రమ్య, ఆఫీస్ సబార్డినేటర్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో 30 కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేసినట్లు వెటర్నరీ డాక్టర్ అఖిల తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని రేపాల ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో రేపాలలో 20 కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేసినట్లు పశు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రావణి, అసిస్టెంట్ అబ్దుల్, లతీఫ్, గోపాలమిత్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : తుంగతుర్తిలో ప్రాంతీయ పశు వైద్యశాల ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు రెబిస్ వ్యాది నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి పశు వైద్య సంచాలకుడు డాక్టర్ హరిశ్చంద్రనాయక్, బయగాని రవిప్రసాద్, డాక్టర్ నరేశ్, డాక్టర్ మమత, సుష్మ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

ఆత్మకూర్.ఎస్ : లింగయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న యూత్ సభ్యులు

అర్వపల్లి, జనవరి 17 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జాజిరెడ్డిగూడేనికి చెందిన ఈదుల రాములు అనారోగ్యంతో మరణించగా బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.22,200ను కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్లాయి శివకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా తనతో పాటు చదువుకున్న 2011-12 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణి, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కొప్పుల సోమిరెడ్డి, నాగరాజు, హరిప్రసాద్, వెంకన్న, వీరస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నడిగూడెం, జనవరి 17 : మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి వెంకన్న కుమారుడు ఆకాశ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కుటుంబ సభ్యులను బుధవారం విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్‌గౌడ్ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నందిగామ రామారావు, గుండు సీతారాములు, రవి, ప్రతాప్, కోటయ్య, నరసింహారావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బండారు శోభారాణి, నరేశ్, గోవింద్ పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన ఏపూరు గ్రామానికి చెందిన ఉయ్యాల లింగయ్య కుటుంబానికి ఎన్టీఆర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో రూ.17,500 అందజేశారు. కార్యక్రమంలో కొడిదల లక్ష్మణ్, ఉరుకుప్పల వీరేశ్, ఓర్సు లింగరాజు పాల్గొన్నారు.

## యల్లాపురంలో ఖబ్రస్థాన్ ప్రహరీ పనులకు శంకుస్థాపన

పాలకవీడు : ఎల్లాపురంలో ఖబ్రస్థాన్ ప్రహరీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు జనవరి 17: మండలంలోని యల్లాపురం గ్రామంలో ఖబ్రస్థాన్ అభివృద్ధి పనులకు ఎంపీపీ భూక్యా గోపాల్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ.8 లక్షలతో ప్రహరీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు తీగల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తీగల శేషిరెడ్డి , మాలోతు మోతీలాల్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతల పంపిణీ

తుంగతుర్తి : బండరామారంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

తుంగతుర్తి, జనవరి 17 : అయోధ్య రామ మందిరం అక్షింతలను బండరామారం గ్రామంలో బుధవారం మావెట్టి వెంకన్న, సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పునూతల ప్రణీతాజయచంద్రారెడ్డి, ఎంపీటీసీ మడ్డి నాగలక్ష్మి, కృష్ణమూర్తి, రేగటి రాంబాబు, ఉప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

సంక్రాంతి పండుగకు పట్టణం నుంచి పల్లెలకు వచ్చిన ప్రజలు బుధవారం తిరుగుపయనమ య్యారు. దాంతో సూర్యాపేట బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- మర్రికుంట, చింతలకుంటతండా గ్రామ పంచాయతీల నూతన భవనాలు ప్రారంభం

తిరుమలగిరిలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, జనవరి 17 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే మం దుల సామేల్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 28 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అలాగే మండల పరిధిలోని మర్రికుంట, చింతలకుంటతండాలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. తొండ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తదని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి బాగా లేదని రాబోవు రోజుల్లో రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. అద్దె భవనాల్లో, అసౌకర్యాలతో ఉన్న గ్రామ పంచాయతీలకు సౌకర్యాలతో కూడిన పక్కా భవనాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, తాసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేశ్‌చారి, వైస్ ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ అంజలి, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, సర్పంచులు దేవానాయక్, రవి నాయక్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతనకల్ పీఏసీఎస్ చైర్మన్‌గా జయసుధ

నూతనకల్ పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న జయసుధ

నూతనకల్, జనవరి 17 : నూతనకల్ మండల నూతన పీఏసీఎస్ చైర్మన్‌గా నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సీఈఓ వెంకయ్య బుధవారం ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. గత చైర్మన్ కనకటి వెంకన్నపై అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో ఆయనను చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్ సభ్యత్వం నుంచి శాశ్వతంగా తొలగించారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ.. సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సంఘంలో అక్రమంగా నియమించిన ఇద్దరు ఉద్యోగులను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సూర్యాపేట పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ

పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ

బొడ్రాయిబజార్, జనవరి 17 : సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నికను బ్యాలెట్ పద్ధతిలో బుధవారం చర్చి కంపౌండ్‌లోని క్రిస్టియన్ ప్రేయర్ హాల్‌లో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా రెవరెండ్ జలగం డేవిడ్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా-రెవరెండ్ కేశవపరపు కరుణాకర్, కోశాధికారి-జె.వై.వి.రమేశ్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్-పూజర్ల సామ్యేల్ కిరణ్, ఉపాధ్యక్షులు-కోక యేసురత్నం, బొడ్డు మత్తయి, ఆర్గనైజింగ్ సెక్రటరీ-కోర్నెలి పౌల్ పాల్వాయి, సహాయ కార్యదర్శిగా-కోడూరి ఎజ్రా, సహ కోశాధికారి-ప్రసన్నకుమార్, మీడియా కన్వీనర్-మచ్చ యేసుపాదం, సహ కన్వీనర్-కందుకూరి యేసురాజు, సభల కన్వీనర్-లక్ష్మిశెట్టి ప్రేమ్‌కుమార్, కో-కన్వీనర్‌గా-కర్నె మణిదాసు,

ప్రేయర్ కన్వీనర్-నిమ్మనగోటి ఏలియా, కో-కన్వీనర్‌గా-జాన్‌పాల్, కల్చరల్ కన్వీనర్-జనార్దన్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా పి.వీరేశ్, దుర్గాప్రసాద్, నగేశ్‌ను ఎన్నుకున్నారు.

## సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి : సీపీఐ

గరిడేపల్లి, జనవరి 17 : సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని గానుగుబండ గ్రామంలో బుధవారం జరిగిన ఆ పార్టీ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమా వేశంలో పార్టీ నాయకులు అప్పయ్య, నబీసాహెబ్, పేరయ్య, సోమయ్య, గోవింద్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు

హుజూర్‌నగర్, జనవరి 17 : హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు అతిథి అధ్యాపక నియామకానికి ఈ నెల 18 నుంచి 20 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యుడు మల్గిరెడ్డి భీమార్జునరెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి పీజీలో సంబంధిత సబ్జెక్ట్‌లో జనరల్, ఓబీసీ అభ్యర్థులకు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ వారికి 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, అభ్యర్థులు తమ దరఖాస్తులను కళాశాలలో స్వయంగా సమర్పించాలని వివరించారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరికి గాయాలు

తుంగతుర్తి, జనవరి 17 : గ్యాస్ సిలిండర్ పేలి ఇరువురికి గాయాలైన ఘటన మండలంలోని యేనెకుంటతండాలో బుధవారం జరిగింది. ఇంట్లో వంట చేస్తున్న క్రమంలో గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగి పేలడంతో అమృనాయక్ (55), జయమ్మ (13) తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం తుంగతుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## వేనేపల్లి దీపక్‌రావుకు మంత్రి పొంగులేటి నివాళి

నివాళులర్పిస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కోదాడటౌన్, జనవరి 17: కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సోదరుడి కుమారుడు వేనేపల్లి దీపక్‌రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం కోదాడలోని వేనేపల్లి చందర్‌రావు నివాసంలో దీపక్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, చింతకుంట్ల లక్ష్మీ నారాయణ, వంగవీటి రామారావు, వేనేపల్లి వెంకటయ్య, రామినేని శ్రీనివాసరావు, వేనేపల్లి సతీశ్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, కందుల కోటేశ్వర్‌రావు, షాబుద్దీన్, యాదగిరి, సుబ్బారావు, శ్రీధర్, రజనీ కాంత్, పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రవి

దోసపహాడ్‌లో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రవి

పెన్‌పహాడ్, జనవరి 17 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వీర బోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దోసపహాడ్‌లో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఓట్ల కోసం సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. యాసంగి సాగు సగానికి వచ్చినా పెట్టుబడి సాయం అందక రైతులు ఇబ్బందులు పడుతూ అప్పులు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ప్రకారం ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండేటి రాములు, సోమయ్య, చెన్ను రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

మఠంపల్లి/ మేళ్లచెర్వు, జనవరి 17 : ఖమ్మం-నల్లగొండ- వరంగల్ జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలని తాసీల్దార్లు మంగా రాథోడ్, జ్యోతి బుధవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. తాసీల్దార్ కార్యాల యాల్లో ఫామ్-18 నింపి అక్కడే ఇవ్వొచ్చని, లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు కూడా తిరిగి కొత్తగా ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుకు ఫిబ్రవరి 6 చివరి తేదీ వివరించారు.

## 'హిట్ అండ్ రన్' చట్టాన్ని రద్దు చేయాలి

మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న లారీ డ్రైవర్లు

మఠంపల్లి, జనవరి 17 : కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లారీ డ్రైవర్లు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టం కేసులో రూ.7 లక్షల జరిమానా, పదేండ్ల జైలు శిక్షను ఉపసంహరించుకోవాలని కోరారు. గతంలో ఉన్న చట్టాన్ని అమలు చేయాలని వివరించారు. కార్యక్రమంలో మండల లారీ డ్రైవర్లు, యాజమాన్య సంఘం నాయకులు బానోతు నాగులు, బోటిపల్లి సైదులు, కంటు ఎల్లయ్య, టి.వీరబాబు, బానోతు రామస్వామి, తవిడబోయిన నాగేశ్వర్‌రావు, సోమయ్య పాల్గొన్నారు.

## బైక్ పై నుంచి పడి వ్యక్తి మృతి

ఆత్మకూర్.ఎస్, జనవరి 17 : బైక్ పై నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నెమ్మికల్ గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం జరిగింది. సూర్యాపేట మండల పరిధి రాయినిగూడెం గ్రామానికి చెందిన ఒల్లోజు రామాంజనేయచారి (38) సూర్యాపేట మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం విధులు ముగించుకుని సాయంత్రం తన అత్తగారి ఊరైన కందగట్లకు బైక్‌పై వెళ్లాడు. రాత్రి సమయంలో తిరుగు ప్రయాణమయ్యాడు. నెమ్మికల్ గ్రామ శివారులో కాటమయ్య గుడి వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి పక్కన ఉన్న పిల్ల కాల్వలో పడగా తీవ్రగాయాలై రామాంజనేయచారి అక్కడిక్కడే మృతి చెందాడు. భార్య రజిత ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. రామాంజనేయచారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## తాసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

- వీఆర్ఏ హక్కుల సాధన సమితి

అర్వపల్లి, జనవరి 17 : కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల తాసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ ఆత్మహత్యకు కారణమైన తాసీల్దార్ సత్యనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ అసిస్టెంట్ చావుకు కారణమైన తాసీల్దార్‌ను సస్పెండ్ చేసి మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బుంగ చరణ్ రాజ్, స్వామి, మాదాసు నర్సింహ, బాలస్వామి, మౌనిక, నర్సింహ, వీరస్వామి పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

కోదాడటౌన్, జనవరి 17 : మైనార్టీ గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8, ఇంటర్మీడియేట్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మెగా(ముస్లిం మైనార్టీ ఎంప్లాయీస్ అండ్ గైడర్స్ అసోసియేషన్) సంస్థ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు షేక్ జాన్‌పాషా, జహీర్‌ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 6 అని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఆగిఉన్న కారును ఢీకొన్న మరో కారు

### ఇద్దరి పరిస్థితి విషమం

ప్రమాదంలో ఎగిరిపడిన కారు

మునగాల, జనవరి 17: రోడ్డు పక్కన నిలిచి ఉన్న కారును మరో కారు ఢీ కొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రంలో స్వప్న ఫొటో స్టూడియో సమీపంలో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన రామిని సతీశ్‌రెడ్డి ఆయన స్నేహితుడు బత్తుల శేఖర్ కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కు బయల్దేరారు. ఈ క్రమంలో మునగాల వద్ద వారు ప్రయాణిస్తున్న కారు రిపేరు కావడంతో రోడ్డు పక్కన నిలిపివేశారు. అదే సమయంలో కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం నారాయణపురం గ్రామం నుంచి కాశెట్టి సతీశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో హైదరాబాద్‌కు వెళ్తుండగా రోడ్డుపై నిలిచిన కారును వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బత్తుల శేఖర్, ఆయన భార్య అపూర్వ, సతీశ్‌రెడ్డి భార్య సృజనకు, మరో కారులో ప్రయాణిస్తున్న వెంకటరమణ, సతీశ్, మోక్షకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం 108లో సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బత్తుల శేఖర్, వెంకటరమణ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు. నిలిచి ఉన్న కారును ఢీకొట్టడంతో అది ఎగిరి రోడ్డు పక్కకు దూసుకెళ్లి ఫ్లై కొట్టింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పోలీసులు అక్కడకు చేరుకుని క్రమబద్ధీకరించారు. సతీశ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేశ్ తెలిపారు.

## ఆలయ భూముల్లో వైన్స్‌ను తొలగించాలి

- బైరబోయిన సైదులు

అర్వపల్లి, జనవరి 17 : అర్వపల్లిలోని యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపులు నిర్వహిస్తున్నారని ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బైరబోయిన సైదులు ఆరోపించారు. బుధవారం అర్వపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయానికి దగ్గరగా వైన్‌షాపులు ఏర్పాటు చేయడంతో మద్యం తాగి ఆలయ సమీపంలోనే సీసాలు పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దుకాణాలను తరలించాలని లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. దుకాణం ఒక్కటైనప్పటికీ కౌంటర్లను ఎక్కువ ఏర్పాటు చేసి నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.

## 'రైతు బంధు నిధులు జమ చేయకుంటే ఆందోళనలు చేస్తాం'

కోదాడ టౌన్, జనవరి 17 : యాసంగి సాగు మొదలై నెల రోజులు పూర్తి అవుతున్నా నేటికి రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయకపోవడం అన్యాయమని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు అన్నారు. కోదాడ పట్టణంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని నమ్మబలికిన సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజులు గడిచినప్పటికీ రైతులకు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఈ నెల 22 నుంచి తెలుగు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న సైదులు

## భూ పోరాట నాయకులపై కేసులు ఎత్తివేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం

బొడ్రాయిబజార్, జనవరి 17 : జగిత్యాల జిల్లాలో భూ పోరాట నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంబీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్పందించి ఇండ్ల స్థలాలతో పాటు రూ.15 లక్షల ఆర్థిక సాయం చేసి ఇండ్ల నిర్మాణానికి సహకరించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

మద్దిరాల, జనవరి 17 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. పోలీస్ జమిందార్ వీర సోములు తెలిపిన వివరాల ప్రకారం.. జి కొత్తపల్లి రేషన్ డీలర్ పొన్నాల పద్మయ్య తన రేషన్ షాపు నుంచి 8 కింటాళ్ల బియ్యాన్ని ఏపూరి గ్రామానికి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు.

## 'ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం'

కోదాడటౌన్, జనవరి 17 : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేశ్ అన్నారు. పట్టణంలోని బ్యాంక్‌లో బుధవారం జరిగిన ఖాతాదారుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖాతాదారులకు తక్కువ వడ్డీలకు వివిధ రకాలు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, ఇరుకుల్లా చెన్నకేశవరావు, వెంపటి వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సీతారామయ్య, నాగార్జున, మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు యువకుడి మృతి

నూతనకల్, జనవరి 17 : బైక్‌ను కారు ఢీకొన్న దుర్ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ చలిగంటి నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన తూర్పాటి గణేశ్ (23), పెండెం శ్రీను, దాన బోయిన సాంబయ్య (నూతనకల్), రోహిత్ (తోర్రూర్) ఆత్మకూర్(ఎస్) మండలం ముక్కుడుదేవులపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలో పాల్గొని తిరిగి నలుగురు పల్సర్ బైక్‌పై వెళ్